www.jananinadam.com

Follow :

జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

బుధవారం 18-11-2026

సంపుటి : 2 సంచిక : 189

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 06

వెల: రూ.2.00

Simultaneously published from
,Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com



ట్రంప్ దెబ్బతో అమెరికా చదువులకు బైబై..

యూరప్‌కు వరుస కట్టిన విదేశీ విద్యార్థులు

వాషింగ్టన్ 17: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన కఠిన వలస విధానాలు, వీసా తనిఖీలు, అపాయింట్‌మెంట్లలో జాప్యంతో ఈ ఏడాది అక్కడి యూనివర్సిటీల్లో అంతర్జాతీయ విద్యార్థుల చేరికలు తగ్గుముఖం పట్టాయి. అదే సమయంలో విద్యార్థులు యూరప్, ఆసియా దేశాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారని తేలింది. సీటెల్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లో వరుసగా రెండో ఏడాది విద్యార్థుల సంఖ్య పదేండ్ల కనిష్ఠానికి చేరింది. ఒహియో స్టేట్ వర్సిటీలో 13 శాతం తగ్గి 16 ఏండ్లలో అత్యల్ప స్థాయికి చేరింది. ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థుల తగ్గుదలతో తన ఎండోమెంట్ నిధుల నుంచి 200 మిలియన్ డాలర్ల వరకు అప్పు తీసుకోవాలని యోచిస్తున్నది. వీసా జాప్యాలు కరోనా సమయంలో కంటే ఈ వేసవిలో దారుణంగా ఉన్నాయని ఎన్‌ఏఎఫ్‌ఎస్‌ఏ డైరెక్టర్ ఫాంటా అవ్ తెలిపారు. తాజా సర్వేలో ఆగస్టు-అక్టోబర్ మధ్య యూరప్‌లో 50 శాతం కళాశాలల్లో అండర్‌గ్రాడ్యుయేట్, ఆసియాలో 59 శాతం విద్యాసంస్థల్లో పీజీ విదేశీ విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఎఫ్-1 వీసాదారులు చదువు తర్వాత సంబంధిత రంగంలో పనిచేసేందుకు ఉపయోగపడే ఓపీటీ కార్యక్రమానికి ఒక్కో విద్యార్థి 70 వేల డాలర్లు చెల్లించేలా ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించింది. కొన్ని కొత్త హెచ్-1బీ పిటిషన్లకు లక్ష డాలర్లకు పైగా ఫీజుల ప్రతిపాదన కూడా ఉంది.



పాకిస్థాన్‌తో దోస్తీ మళ్లీ మొదలా? మోదీ సర్కార్ నిర్ణయంపై

కాంగ్రెస్ ఫైర్...!

- ఢిల్లీ వేదికగా జరిగే ఎస్సీఓ సదస్సుకు పాక్‌కు కేంద్రం ఆహ్వానం
- సదస్సుకు హాజరుకానున్నట్లు ప్రకటించిన పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్
- పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌ను ఎలా పిలుస్తారని కాంగ్రెస్ నిలదీత
- పాక్ విషయంలో విదేశాంగ విధానం అస్పష్టమన్న సల్మాన్ ఖుర్షీద్
- భారత్‌తో సంబంధాలు బాగుచేసుకోవడం పాక్‌కే మంచిదన్న బీజేపీ

ఢిల్లీ 17: షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సుకు పాకిస్థాన్‌ను ఆహ్వానించడంపై దేశీయంగా తీవ్ర రాజకీయ దుమారం రేగింది. ఢిల్లీలోని పురానా ఖిలా వేదికగా నవంబర్ 20 నుంచి 22 వరకు జరగనున్న 'ఎస్సీఓ సివిలైజేషనల్ డైలాగ్' సదస్సులో పాల్గొనాలంటూ కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఆహ్వానం పంపింది. అందుకు ఆ దేశం అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏంటంటూ వివక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి.

2వ పేజీలో...

సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తికి ఎన్ఓసీ ఇవ్వండి

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- రాయ్‌పూర్‌లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ
- సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ఎన్ఎసీ మంజూరుపై ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి సానుకూల స్పందన
- తుపాకులగూడెం వద్ద ఇప్పటికే పూర్తయిన బ్యారేజీ నిర్మాణం
- నిబంధనల ప్రకారం పరిహారం,
- పునరావాస నిధులు ఇచ్చేందుకు తెలంగాణ సిద్ధం



రాయ్‌పూర్ ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తి చేయడానికి వెంటనే నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

హైదరాబాద్ 17: రాష్ట్రంలో అక్వాన్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మరోవైపు చలి తీవ్రత పెరిగింది. పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1 నుంచి 5.5 డిగ్రీల వరకు తగ్గాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు మెదక్‌లో అత్యల్పంగా 11.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కంటే 4.9 డిగ్రీలు తక్కువ.

3వారాల డెడ్‌లైన్..

కేజ్రీ టీమ్‌కు ఢిల్లీ హైకోర్టు వార్నింగ్



2వ పేజీలో...

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన ఇతర నేతలకు ఇవాళ ఢిల్లీహైకోర్టు వార్నింగ్ ఇచ్చింది. నేరపూరిత కోర్టు ధిక్కరణ కేసులో స్పందించకపోవడం పట్ల కోర్టు సీరియస్ అయ్యింది. మరింత జాప్యం జరిగితే ఊరుకునేది లేదని కోర్టు

అవినీతికి పాల్పడితే వేటే..


- పోలీసు సిబ్బందికి కొత్త సీపీ మహేశ్ భగవత్ స్ట్రాంగ్ వార్నింగ్
- అవినీతి, అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవన్న కొత్త సీపీ
- అవినీతి, అక్రమ నిర్బంధాలపై జీరో టాలరెన్స్ విధానం ప్రకటన
- మహిళలు, వృద్ధుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం
- పోలీసులు క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచన
- నేరాల నియంత్రణకు విడుదలైన ఖైదీలపై ప్రత్యేక నిఘా వ్యవస్థ



హైదరాబాద్ 17: హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ మురళీధర్ భగవత్, పోలీస్ శాఖలో ప్రక్షాళనకు నడుం బిగించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. శాఖాపరమైన చర్యలతో పాటు, నేరం తీవ్రతను బట్టి క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల కొందరు పోలీసు అధికారులు లంచం, బెదిరింపుల కేసుల్లో చిక్కుకున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

అవినీతి, అక్రమ నిర్బంధాలు, భూవివాదాలు వంటి సివిల్ అంశాలలో పోలీసుల జోక్యంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తామని మహేశ్ భగవత్ తెలిపారు. తమ స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఇలాంటి కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతాయని చెప్పారు. ఎవరైనా అధికారి తప్పుగా ప్రవర్తిస్తే, బాధితులు నేరుగా జోనల్ హెడ్స్‌కు ఫిర్యాదు చేయవచ్చని, ఆరోపణలు రుజువైతే సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇటీవల అన్ని జోన్ల ఉన్నతాధికారులు, ఎస్‌హెచ్‌వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు

హైదరాబాద్17: వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ అతీగతీ లేకపోవడంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మేనిఫెస్టోకు మూడేళ్లు.. కాంగ్రెస్ నయవంచనకు మూడేళ్లు అని ఎద్దేవా చేశారు. గొప్పగా చెప్పుకున్న అభయహస్తం.. హామీలను అమలు చేయని మొండి హస్తంగా మారిందని విమర్శించారు. మేనిఫెస్టో మాకు భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానమని, దానిని తూచా తప్పకుండా అమలు చేస్తామని మూడేళ్ల క్రితం ఇదే రోజు మల్లికార్జున ఖర్గే సమక్షంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. మూడేళ్లు గడిచినా ఆ హామీలకు దిక్కులేదు. అమలు ఊసే లేదని అన్నారు. అభయ హస్తం.. శూన్య హస్తం అయ్యిందని విమర్శించారు. ఓట్లు వేసిన ప్రజలనే



మేనిఫెస్టోకు మూడేళ్లు..

కాంగ్రెస్ నయవంచనకు మూడేళ్లు..

అభయ హస్తం కాస్త మొండి హస్తమయ్యిందని హరీశ్‌రావు సెటైర్లు

ఒంటెద్దు పోకడ సరికాదు

'ఇంటర్ బోర్డు రద్దు'పై కవిత కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బోర్డును ఒంటెత్తు పోకడలతో రద్దు చేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడలో 'ఇంటర్ బోర్డు రద్దు – తెలంగాణ విద్యపై ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. డ్రాప్ అవుట్స్ పేరుతో ఇంటర్ బోర్డును రద్దు చేయాలనుకోవడం సరికాదని, ఈ విషయంలో ముఖ్యమంత్రి చెబుతున్న గణాంకాలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని కవిత విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న విద్యా విధానంలో కీలక మార్పులు చేస్తున్నప్పుడు విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం కచ్చితంగా చర్చించాలని కవిత డిమాండ్ చేశారు. 'ప్రభుత్వాన్ని ఏదైనా ప్రశ్నిస్తే ఎదురుదాడి చేసే పరిస్థితి నెలకొంది. అందుకే మేధావులు, విద్యావేత్తల అభిప్రాయాలను సమాజానికి తెలియజేసేందుకే మేమే ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశాం' అని ఆమె పేర్కొన్నారు. పరిపాలనా సంస్కరణలు, విద్యా సంస్కరణలు ప్రభుత్వం భ్రమపడకూడదని హితవు పలికారు.డ్రాప్ అవుట్ లెక్కలపై కవిత కౌంటర్..: పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్‌లో చేరుతున్న వారిలో పది మందిలో ఆరుగురు మాత్రమే ఉంటున్నారని, డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయన్న ఒకే కారణంతో బోర్డును రద్దు చేస్తామని సీఎం చెప్పడాన్ని కవిత తప్పుబట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల లెక్క అలా ఉండి ఉండొచ్చు కానీ, రాష్ట్రవ్యాప్తంగా ఓవరాల్‌గా చూస్తే డ్రాప్ అవుట్స్ కేవలం 16 శాతం మాత్రమే ఉన్నాయని ఆమె వివరించారు. ప్రభుత్వ బడుల్లో పదో తరగతి పూర్తి చేసిన వారు ప్రైవేట్ కాలేజీల్లోనో, ఇతర కోర్సుల్లోనో

కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఛాంబర్, సమావేశ

మందిరాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం

2వ పేజీలో...



కోహెడ 17: కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఛాంబర్, సమావేశ మందిరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మలా జయరాజ్,వైస్ తిరుపతి రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మండల మార్కెట్ యార్డులో దాదాపు రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. మార్కెట్ యార్డులో గోడౌన్ల నిర్మాణం, మెయిన్ రోడ్డు నుంచి మార్కెట్ యార్డులోకి వెళ్లే రోడ్డు, నూతన ఓపెన్ ప్లాట్‌ఫారమ్, స్టోరేజీ సదుపాయాల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు.మార్కెట్ కమిటీ ఆదాయం పెంచేందుకు జిన్నింగ్ మిల్లును కేటాయించేలా చర్యలు తీసుకుంటాం. జిన్నింగ్ మిల్లు కేటాయింపునకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మార్కెట్ యార్డ్ కార్యదర్శిని ఆదేశించామని అన్నారు.మార్కెట్ యార్డులో షెటర్ల సమస్యపై ప్రతిపాదనలు

అవినీతికి పాల్పడితే వేటే..

మొదటిపేజీ తరువాయి...

కీలక ఆదేశాలు ఇచ్చారు. వృద్ధులు, మహిళలు, చిన్నారుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీసులు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అవినీతి, అత్యాచారం, బెదిరింపుల ఆరోపణలపై ఏసీబీకి చిక్కిన పోలీసు సిబ్బంది రికార్డులను కూడా ఆయన సమీక్షించినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. పోలీసులు స్టేషన్లకే పరిమితం కాకుండా, తమ పరిధిలోని ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని భగవత్ ఆదేశించారు. ముఖ్యంగా సాయంత్రం నుంచి రాత్రి వరకు సున్నితమైన ప్రాంతాల్లో గస్తీని బలోపేతం చేయాలని సూచించారు. ఉదయం పూట గస్తీ పనితీరును సమీక్షించి, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని పెట్రోలింగ్ పెంచాల్సిన ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. ఇటీవల కమిషనరేట్ పరిధి శంషాబాద్, రాజేంద్రనగర్ వరకు విస్తరించడంతో బాధ్యతలు కూడా పెరిగాయని, సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని సీపీ పేర్కొన్నారు. వ్యవస్థీకృత నేరాలు, ముఠా కక్షలను నివారించేందుకు త్వరలోనే 'ప్రిజనర్-రిలీజ్ మానిటరింగ్ మెకానిజం'ను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. విడుదలైన ఖైదీల సమాచారాన్ని వ్యవస్థలతో అనుసంధానం చేసి వారిపై నిఘా ఉంచుతామన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, పెండింగ్ చలాన్ల క్లియరెన్స్ ప్రక్రియను సులభతరం చేయడంపై కూడా ట్రాఫిక్ అధికారులతో ఆయన చర్చించారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన భగవత్, అన్ని విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని పోలీసింగ్‌ను మరింత మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు.

పాకిస్థాన్‌తో దోస్తీ మళ్లీ మొదలా? మోదీ
సర్కార్ నిర్ణయంపై కాంగ్రెస్ ఫైర్...!

మొదటిపేజీ తరువాయి...



గత మే నెలలో 'ఆపరేషన్ సింధూర్' సైనిక చర్యల తర్వాత పాకిస్థాన్ మంత్రి స్థాయి ప్రతినిధికి భారత్ ఆహ్వానం పలకడం ఇదే తొలిసారి. దీంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఎస్సీఓ నియమావళి ప్రకారం అన్ని సభ్య దేశాలకూ ఆహ్వానాలు పంపినట్లే పాకిస్థాన్‌కూ పంపినట్లు అక్టోబర్ 28న కేంద్రం ప్రకటించింది. ఈ సదస్సుకు పాకిస్థాన్ వాతావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్ హాజరవుతారని ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. ఎస్సీఓ వేదిక ద్వారా సాంస్కృతిక అవగాహన, నాగరికతల మధ్య చర్చలను పెంపొందించేందుకు కట్టుబడి ఉన్నామని పాక్ పేర్కొంది. కేంద్రం నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పహల్గామ్‌లోని బైసరన్‌లో మతం పేరుతో ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఊచకోత కోసిన ఉగ్రదాడి తర్వాత ఇప్పటివరకు ఏం మారిందని పాకిస్థాన్‌కు ఆహ్వానం పంపారంటూ కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారి కేంద్రాన్ని నిలదీశారు. ఎస్సీఓ బహుళపక్ష వేదిక అయినప్పటికీ, భారీ ఉగ్రదాడి జరిగిన తర్వాత ప్రభుత్వ వైఖరిలో వచ్చిన మార్పు ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ స్పందిస్తూ.. పాక్ విషయంలో ప్రభుత్వ విధానం ఏనాడూ స్పష్టంగా ఉండదని మండిపడ్డారు. ప్రభుత్వం ఏం చేయాలనుకుంటుందో స్పష్టం చేస్తేనే ప్రతిపక్షాలు తమ స్పందనను తెలియజేస్తాయని పేర్కొన్నారు. మరోవైపు విపక్షాల విమర్శలపై బీజేపీ నేత దిలీప్ ఘోష్ స్పందించారు. భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవడం పాకిస్థాన్ ప్రయోజనాలకే మంచిదని హితవు పలికారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పాక్‌లో ప్రస్తుతం శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. అక్కడి ఉగ్రవాదులు పోలీస్ స్టేషన్లలోకి చొరబడి పోలీసులు, సైనికులను హతమారుస్తున్నారని తెలిపారు. దీంతో ప్రజలు దేశం విడిచి పారిపోతున్నారని ధ్వజమెత్తారు. సరిహద్దు ఉగ్రవాదం, టెర్రర్ ఫండింగ్‌పై ఎస్సీఓ సభ్యదేశాలన్నీ ద్వంద్వ ప్రమాణాలు వీడి ఉమ్మడిగా పోరాడాలని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోందని గుర్తుచేశారు. ఈ సదస్సుపై కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. సదస్సుకు పాకిస్థాన్ హాజరవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత్, పాక్‌ల సాంస్కృతిక, నాగరికతల వికాసం భిన్నమైనది కాదని, 1947 విభజనకు ముందు సమాంతరంగా సాగినందున ఈ విషయంలో భేదాభిప్రాయాలకు ఆస్కారం ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. గత నెలలో ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్సీఓ సన్నాహక సమావేశానికి భారత్ తరఫున సమన్వయకర్త అలోక్ డిమ్రి హాజరయ్యారు.

దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలను గుర్తించాలిమంత్రి పొన్నం



హనుమకొండ 17: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్స్‌లో అలింకో సంస్థ సహకారంతో దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచిత సహాయక ఉపకరణాలు అందించేందుకు ఏర్పాటు చేసిన నిర్ధారణ వైద్య శిబిరాన్నిమంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జడ్పీ సీఈఓ శేషాద్రి, పీడీ డీఆర్డీఓ శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అలింకో సంస్థ ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దివ్యాంగులు, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ వైద్య పరీక్షల కేంద్రాలను పరిశీలించి, లబ్ధిదారులకు దగ్గరుండి పరీక్షలు చేయించడం జరిగింది. ప్రతి ఒక్కరినీ పరీక్షించి, వారికి అవసరమైన ఉపకరణాలను గుర్తించాలని నిర్వాహకులకు సూచించారు.

మేనిఫెస్టోకు మూడేళ్లు..

కాంగ్రెస్ నయవంచనకు మూడేళ్లు..

కాదు.. ఒట్లు వేసి దేవుళ్లను, పవిత్ర గ్రంథాలను సైతం మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అని మండిపడ్డారు. గాంధీ భవన్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. దీనిపై మల్లికార్జున ఖర్గే, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తొలి క్యాబినెట్‌లోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ నీటిమూటగానే మిగిలిందని హరీశ్‌రావు అన్నారు. ఇప్పటివరకు 38 క్యాబినెట్ సమావేశాలు జరిగినా.. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. మేనిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, హామీల అమలును గాలికొదిలేశారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క హామీకి తూట్లు పొడిచారని మండిపడ్డారు. గాంధీ పేరు చెప్పుకుని రాజకీయాలు చేసే కాంగ్రెస్.. గాంధీభవన్ సాక్షిగా ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరి చూస్తే గాంధీ ఆత్మ కూడా క్షోభిస్తుందని హరీశ్‌రావు అన్నారు. ప్రజల ఆశలను ఓట్లుగా మార్చుకున్నారని.. అధికారాన్ని అందుకున్నాక ఆ ఆశలను ఆవిరి చేశారని మండిపడ్డారు. హామీలు అమలు చేయకుండా మూడేళ్లుగా ప్రజలను మభ్యపెట్టడమే కాంగ్రెస్ సాధించిన ఘనత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మాయమాటలను, నయవంచనను తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారని.. ఇక మిగిలింది తగిన గుణపాఠం చెప్పడమే అని అన్నారు.

సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తికి ఎన్ఓసీ ఇవ్వండి
ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి...



ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి రాయ్‌పూర్ లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రీ విష్ణుదేవ్ సాయితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తెలియజేసి ఔఅ జారీ చేయాలని కోరారు. ఈ విషయంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరారు.తొలుత కాంతనపల్లి వద్ద ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. తద్వారా 17 ఆదివాసీ గ్రామాల ముంపుతో పాటు భద్రత, మౌలిక సదుపాయాలపై కూడా ప్రభావం పడుతుందని గుర్తించారు. దీంతో ముంపు ప్రాంతాన్ని తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ప్రాజెక్టు అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు రూ. 9.883 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. తుపాకులగూడెం వద్ద చేపట్టడం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురవుతాయని ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంతో తేలింది. భారీ వరదల సమయంలో కూడా ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదు. ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. బ్యారేజీ పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎన్ఓసీని త్వరగా జారీ చేయాలని కోరారు. మిగిలిన అనుమతుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

స్పెషల్ ఫండ్ కేటాయిస్తే మరింత అభివృద్ధి..

8వ డివిజన్ లో నిర్మించే రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్...

ఇందూరు17: రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫండ్ కేటాయిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని 8వ డివిజన్ లో గల సీతారాంనగర్ కాలనీ బంగారు మైసమ్మ ఆలయం సమీపంలో నిర్మించే రోడ్డు పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ లో కేటాయించిన 20 లక్షల నిధులతో ప్రతి డివిజన్లో పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అలాగే కొన్ని డివిజన్లో కోటి రూపాయల పనులు కూడా ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా స్పెషల్ ఫండ్ కేటాయించలేదని చెప్పారు. మూడేళ్ళయినా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నగరంలో కొన్ని డివిజన్ లలో నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్ మఠం పవన్, కాలనీ పెద్దలు కిషన్, శ్రీనివాస్, విశ్వ సాయి, శివశంకర్, లింగాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ
చైర్మన్ ఛాంబర్, సమావేశ

మందిరాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి...

వస్తే సురేందర్ మోహన్ గారితో మాట్లాడి పరిష్కరిస్తాం. మార్కెట్ యార్డ్ ఎల్లప్పుడూ రైతులకు అండగా, అందుబాటులో ఉండాలి. గత రెండేళ్లుగా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేసిన పాలకవర్గానికి అభినందనలు. ఈ నెల 25నిజీ పాలకవర్గ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను.అందరి ప్రశంసలు పొందిన ఈ పాలకవర్గం రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

3వారాల డెడ్‌లైన్..
కేజ్రీ టీమ్‌కు ఢిల్లీ హైకోర్టు వార్నింగ్

మొదటిపేజీ తరువాయి...



తన వార్నింగ్‌లో పేర్కొన్నది. జస్టిస్ స్వరణ కాంత శర్మపై సోషల్ మీడియాలో ఆప్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ కేసు వాదనల సమయంలో జస్టిస్ శర్మను టార్గెట్ చేస్తూ ఆప్ నేతలు పోస్టులు పెట్టారు. అయితే ఆ అంశంలో ఆప్ నేతలపై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. తన తాజా ఉత్తర్వుల్లో మరో మూడు వారాల్లోగా ఆప్ నేతలు వివరణ ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టు పేర్కొన్నది. కోర్టును సరదా తీసుకుంటున్నారని ఆప్ నేతలను ఢిల్లీ హైకోర్టు తప్పుపట్టింది. మూడు వారాల్లోగా వివరణ ఇవ్వకుంటే, కేసును ఆటోమెటిక్‌గా క్లోజ్ చేస్తామని కోర్టు చెప్పింది. ఆప్ నేతలు ఆ కేసులో స్పందించే హక్కును కోల్పోతారని కోర్టు వెల్లడించింది.

ఒంటెద్దు పోకడ సరికాదు'ఇంటర్
బోర్డు రద్దు'పై కవిత కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి...

చేరుతున్నారని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉంటే అది ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు.అమ్మాయిలు కాదు... అబ్బాయిలే ఎక్కువ..: పదో తరగతి నుంచి ఇంటర్‌కు వెళ్లేవారిలో బాలికలే ఎక్కువగా డ్రాప్ అవుట్ అవుతున్నారని సీఎం చెప్పడం అవాస్తవమని కవిత అన్నారు. 'ముఖ్యమంత్రి హోదాలో ఉండి అబద్ధాలు చెప్పవద్దు. ఇంటర్‌కు వెళ్తున్న బాలికల సంఖ్య 77.4 శాతంగా ఉంటే, బాలుర సంఖ్య 68.4 శాతం మాత్రమే ఉంది. అంటే అబ్బాయిలే ఎక్కువగా చదువుకు దూరమవుతున్నారు. అంతేకాదు, ఇంటర్‌లో ఫెయిల్ అవుతున్న వారిలో 51 శాతం అబ్బాయిలే ఉన్నారు. గంజాయి వంటి వ్యసనాలకు బానిసే కావడం, చదువుపై నిర్లక్ష్యం ఇందుకు కారణం. ప్రభుత్వం అబ్బాయిల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అని సూచించారు. పేదరికం (డబ్బులు లేకపోవడం), గ్రామాల్లో సరైన బస్సు సౌకర్యం లేకపోవడం వంటి కారణాలతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఎక్కువగా చదువు మానేస్తున్నారని నీతి ఆయోగ్ నివేదికలు సైతం స్పష్టం చేశాయని కవిత గుర్తుచేశారు. డ్రాప్ అవుట్స్ నివారణకు గుజరాత్ ప్రభుత్వం 'నమో లక్ష్మి' పథకం ద్వారా ఏటా రూ. 928 కోట్లను నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తోందని, దీనివల్ల అక్కడ డ్రాప్ అవుట్స్ 16 శాతం తగ్గాయని తెలిపారు. తెలంగాణలోనూ అలాంటి ఆర్థిక సాయం అందించే పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.నాణ్యమైన విద్యలో 28వ స్థానం..: ఒకటి నుంచి పదో తరగతి వరకు డ్రాప్ అవుట్స్ లేని ర్యాంకింగ్స్‌లో తెలంగాణ టాప్-5లో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్యను అందించడంలో మాత్రం దేశంలో 28వ స్థానంలో ఉండేటం ఆందోళనకరమని కవిత అన్నారు. ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించడం లేదని, అయితే ఇలాంటి వ్యవస్థాగత మార్పులు జరగాలంటే 3 నుంచి 10 ఏళ్ల సుదీర్ఘ ప్రక్రియ అవసరమని స్పష్టం చేశారు. ఆర్థికంగా, విధానపరంగా ప్రభుత్వ పూర్తి మద్దతు లేకుండా ఏకపక్షంగా ముందుకెళ్తే ఊరుకునేది లేదని కవిత హెచ్చరించారు.

ఓటరు చైతన్యంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ...

ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి ... కలెక్టర్ కె.హరిత

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: ఓటరు చైతన్యంతోనే ప్రజాస్వామ్య విలువలను కాపాడగలమని కలెక్టర్ కె.హరిత అన్నారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్‌రావుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు దాని ప్రాధాన్యతను గుర్తించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఓటరు నమోదు, ఎన్నికల విధానాలు, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ఆవశ్యకతపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాసరచన, క్విజ్ పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సామాజిక బాధ్యతతో పాటు ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా భాగస్వాములై ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

టాప్--10 బ్రాండ్ అంబాసిడర్ల ఎంపిక

జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థులను ఓటరు చైతన్య కార్యక్రమాల బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేశారు. వారిలో బి.సుహాన్ రాజ్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిర్పూర్(టి)), జి.ఇందు (కేజీబీవీ, సిర్పూర్(టి)), యు.ఉమాన (సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్), షేక్ షిఫా (జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ, ఆసిఫాబాద్), డి.వైష్ణవి (జెడ్పీహెచ్ఎస్, పెట్రోల్ పంప్, కాగజ్‌నగర్), ఎస్.అంజలి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, బెజ్జూర్), బి.గీత (జెడ్పీహెచ్ఎస్, అరేగూడ), బి.హర్షిత (జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, ఆసిఫాబాద్), ఆర్.శివసాయి (పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్, పెంచికల్‌పేట్), ఎం.సింధు (జెడ్పీహెచ్ఎస్, సర్ సిల్క్, కాగజ్‌నగర్) ఉన్నారు.



క్విజ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు...

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో కె.శ్రీనివాస్ (ఏపీజే అబ్దుల్ కలాం హైస్కూల్, ఆసిఫాబాద్) 49 మార్కులతో మొదటి స్థానం సాధించారు. జి.లోకేష్ (జెడ్పీహెచ్ఎస్, బురుగూడ) 48 మార్కులతో రెండో స్థానం, గుండా విష్ణుతేజ (జెడ్పీహెచ్ఎస్, తిర్యాణి), ఈ.వినయ్ (జెడ్పీహెచ్ఎస్, బట్టుపల్లి), కె.అంజన (జెడ్పీహెచ్ఎస్, రాస్పల్లి) 47 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.కె.శ్రీహర్ష (జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ఆసిఫాబాద్) 46 మార్కులు, పి.హర్షల్ (సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ స్కూల్, ఆసిఫాబాద్), ఎస్.ఆశ్రిత (జెడ్పీహెచ్ఎస్, చింతగూడ) 45 మార్కులు, బి.ప్రావణ్య (మోడల్ స్కూల్, ఆసిఫాబాద్), బి.మనీష (ప్రభుత్వ జూనియర్ కళాశాల, దహెగాం) 44 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులోనూ ప్రజాస్వామ్య విలువలను ఇతరులకు తెలియజేస్తూ ఓటరు చైతన్య కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, ఎన్నికల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 17: రాష్ట్రంలోని భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో భూ పరిపాలనకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విజిలెన్స్ కేసులు, భూదాన్ భూములకు సంబంధించిన నివేదికలు, భూముల రీసర్వే పురోగతి, హైకోర్టు కేసులు, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు (పాతవి, కొత్తవి), భూసేకరణ, జి.ఓ. నెం.59, 76, 118, యూ ఎల్ సి భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి ప్రతి అంశానికి సంబంధించిన తాజా వివరాలు, పెండింగ్ కేసుల స్థితిగతులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 క్రింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనుసరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని, జి.ఓ. నం. 59, 76, 118 క్రింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత రికార్డులు, నివేదికలను ఎప్పటికప్పుడు నవీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఉత్పత్తిదారులకు మరిన్ని ఉపాధి, విక్రయ అవకాశాలు కల్పించాలి

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: వాంకిడి మండలంలోని ఉమ్మడి సౌకర్య కేంద్రాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు మంగళవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, వివిధ రకాల యంత్రాలు, వాటి పనితీరు, ప్రస్తుతం అందిస్తున్న సేవలు, స్థానిక ఉత్పత్తిదారులు కేంద్రం ద్వారా పొందుతున్న ప్రయోజనాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉమ్మడి సౌకర్య కేంద్రం ద్వారా స్థానిక వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, చిన్న తరహా ఉత్పత్తిదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న యంత్రాలు, ఇతర సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.స్థానికంగా తయారవుతున్న ఉత్పత్తులకు మెరుగైన విక్రయ అవకాశాలు కల్పించడంతో పాటు, గిరిజన యువతకు మరియు స్థానిక ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని ప్రాజెక్టు అధికారి సూచించారు.ఉమ్మడి సౌకర్య కేంద్రం ద్వారా స్థానిక ఉత్పత్తిదారులకు అవసరమైన సాంకేతిక సహకారం, ఇతర సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, కేంద్ర కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్పులు, సంస్కరణలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తనాజీ, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



పీవీటీజీ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తాం
జన్‌మన్, పీఎం జూగా పథకాలతో గిరిజనుల జీవితాల్లో మార్పు కలెక్టర్ కె.హరిత



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: జిల్లాలోని ఆదిమ తెగలైన కొలాం, థోటి (పీవీటీజీ) గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. ప్రధానమంత్రి జన్‌మన్, ప్రధానమంత్రి జూగా పథకాల ద్వారా మారుమూల గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు పీవీటీజీ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఐటీడీఏ ఉట్నూర్ పీవో మంద మకరందు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి పీవీటీజీ తెగల పటేళ్లు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జన్‌మన్, ప్రధానమంత్రి జూగా పథకాల ద్వారా పీవీటీజీ గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది కేంద్ర మంత్రిత్వ శాఖల సమన్వయంతో బహుళ ప్రయోజన కేంద్రాలు, అంగన్‌వాడీ భవనాలు నిర్మించడంతోపాటు మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పీవీటీజీ కుటుంబాలకు పక్కా ఇళ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్ కనెక్షన్లు, మారుమూల గ్రామాలకు సెల్‌ఫోన్ సిగ్నల్ సేవలు, వన్ ధన్ వికాస్ కేంద్రాల ఏర్పాటు, యువతకు నైపుణ్య శిక్షణ, పాఠశాలలు, వసతి గృహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మొబైల్ వైద్య వాహనాల ద్వారా రక్తపోటు, మధుమేహం, దంత, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద గత ఏడాది 2,128 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశామని, ఈ ఏడాది మరో 970 పీవీటీజీ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ వెల్లడించారు. అటవీశాఖ సమన్వయంతో మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని, గిరిజన యువత నైపుణ్య శిక్షణ పొందడం ద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

19నుంచి భీమా దరఖాస్తుల స్వీకరణ...

ఈ నెల 19వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కుటుంబ పెద్ద మరణిస్తే రూ. 5 లక్షల బీమా సొమ్ము అందుతుందని పేర్కొన్నారు. ఈ పథకంపై పీవీటీజీ సంఘాల ప్రతినిధులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, ఏపీవో కోలం భాస్కర్, రాజ్‌గోండ్ సేవా సమితి జాతీయ ప్రతినిధి సిడం అర్జు, కోలం సంఘ ప్రతినిధులు భీమ్రావు, మాన్కు, తిరుపతి, తుడుందెబ్బ ప్రతినిధులు కోవ విజయ్, సంతోష్, శంకర్, వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొమురం భీం కుటుంబానికి అదిత పరామర్శ



జననినాదం,జైనూర్, సిర్పూర్(యు), నవంబరు 17: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆదివాసీ వీరుడు కొమురం భీం మనవడు కొమురం భీంరావు కుటుంబాన్ని అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అదిత మంగళవారం పరామర్శించారు.సిర్పూర్ (యు) మండలంలోని పెద్దదోభా గ్రామానికి చేరుకున్న అదిత.. భీంరావు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొమురం సోనేరావు, కొమురం జంగుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

విద్యార్థులకు నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు జారీ చేయాలి..

వాంకిడి తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్ కె.హరిత....



జననినాదం,వాంకిడి,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: విద్యార్థులు, ప్రజలు వివిధ ధ్రువపత్రాల కోసం మీసేవ కేంద్రాల్లో చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నివాన, ఆదాయ, కుల, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత రికార్డులను సరిచూసిన అనంతరం గడువులోగా ధ్రువపత్రాలు జారీ చేయాలని సూచించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని ఆధార్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలు, పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం ఎమ్మెల్యే కోవ లక్ష్మి..

హామీ పత్రాలను డస్ట్‌బిన్‌లో వేసి బీఆర్ఎస్ వినూత్న నిరసన



జననినాదం,వాంకిడి,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం ఎమ్మెల్యే నివాసంలో బీ ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ పత్రాలను డస్ట్‌బిన్‌లో వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు అనేక హామీలతో ప్రజలను ఆకర్షించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల హామీల అమలును విస్మరించిందని వి[redacted]మోంగ్రే ఆకాష్,



వూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేద ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేదని పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేవలం ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల పక్షాన , ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, హామీల అమలు జరిగే వరకు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ

గణితంపై విద్యార్థులకు పట్టు సాధించేలా బోధించాలి...

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.... జిల్లా కలెక్టర్ కె. హరిత



జననినాదం,వాంకిడి,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు గణితంలో ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని కలెక్టర్ కె. హరిత సూచించారు. మంగళవారం మండలంలోని అర్జుగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎస్ఎల్ఎన్ పోటీలో భాగంగా ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠనా సామర్థ్యాలను, అభ్యసనా స్థాయిలను పరిశీలించారు. విద్యార్థులకు కూడికలు, తీసివేతలతో పాటు గణితంలోని ప్రతి అంశంపై పూర్తి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను మెరుగుపరిచేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసనా స్థాయిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అవసరమైన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారి ప్రగతిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు.ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థులందరూ వందశాతం పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కొత్తగా చేయూత పింఛన్ల మంజూరు

మంచిర్యాల జిల్లాలో 10 వేల 529 కొత్త పింఛన్లు

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద






జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 17: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి, పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌విఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ సతీష్, క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ నంధ్యారాణి, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్, అధికారులతో కలిసి క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ నందర్భంగా లిరాష్ట్ర మంత్రి మాట్లాడుతూలి పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. గతంలో పింఛన్ల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూసిన అర్హులకు ప్రస్తుతం కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 లక్షల మందికి కొత్తగా పింఛన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల జిల్లాలో నవంబర్ నెలకు సంబంధించి మొత్తం 10 వేల 529 కొత్త చేయూత పింఛన్లు మంజూరయ్యాయని, వీటి ద్వారా నెలకు 2 కోట్ల 53 లక్షల 42 వేల 464 లబ్ధిదారులకు పంపిణీ కానున్నాయని తెలిపారు. ఇందులో దివ్యాంగులకు 2 వేల 58, వితంతువులకు 6 వేల 532, చేనేత కార్మికులకు 22, గీత కార్మికులకు 325, ఒంటరి మహిళలకు 1 వేయి 592 పింఛన్లు మంజూరయ్యాయని, క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన 1 వేయి 40 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగుల పింఛన్ల మంజూరులో ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేలా చర్యలు తీసుకొని అర్హులకు పింఛన్లు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో గత సంవత్సరం సుమారు 3 వేల 500 ఇళ్లు మంజూరు చేయగా మొత్తం 5 వేల 500 ఇండ్ల మంజూరుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 1 వేయి 800 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దీపావళి సందర్భంగా 2 లక్షల ఇండ్లను మంజూరు చేయడంతో పాటు, రాబోయే 3 సంవత్సరాలలో మరో 2 లక్షల ఇళ్లను మంజూరు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అర్హులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందించడం జరుగుతుందని, అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్.ఓ.సి. ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సుమారు 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ కు 30 కోట్ల రూపాయలు, క్యాతన్‌పల్లికి 40 కోట్ల రూపాయలు, మందమర్రికి 30 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి సుమారు 80 కోట్ల రూపాయలు, ఆర్ & బి రహదారుల అభివృద్ధికి 60 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో 600 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి 60 లక్షల రూపాయలు, పాఠశాల రూఫ్ నిర్మాణానికి డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా 30 లక్షల రూపాయలు కేటాయించి పనులు పూర్తి చేయడం జరిగిందని, మందమర్రిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు కేటాయించామని, సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో వసతి సౌకర్యాలతో కూడిన విద్యాసంస్థ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, విద్యార్థులకు ఉచిత అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా యోజన ద్వారా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులకు 5 లక్షల రూపాయల బీమా సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, పట్టణ ప్రాంతాలలో నేరుగా వివరాల నమోదు, గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలకు కూడా పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన నూతన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల పింఛన్లకు సంబంధించి 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించిన వారికి అర్హత ఉంటుందని వివరించారు. ధ్రువీకరణ పత్రాలలో లోపాలు ఉన్నవారు సంబంధిత వైద్య నిపుణుల కమిటీని ఆశ్రయించి అప్పీల్ చేసుకోవాలని సూచించారు. 360 డిగ్రీల డేటా పరిశీలనలో అర్హులుగా గుర్తించినప్పటికీ సాంకేతిక కారణాలతో పింఛన్లు పొందని వారి వివరాలను సరిచేసి, అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర అన్ని కేటగిరీలలో అర్హులైన వారికి పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలులో అర్హులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.అనంతరం కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లను సందర్శించి లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.అంతకుముందు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భోజనశాల నిర్మాణం పనులు పూర్తి అయినందున వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలం దుబ్బపల్లి రోడ్డులో గల పి.ఎల్.ఎన్.ఆర్. గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, మంచిర్యాల రాజన్న మండల అధికారి శ్రీనివాసరావు, జైపూర్ మండల తహసిల్దార్ వనజా రెడ్డి, జైపూర్ భీమారం మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు శ్రీపతి బాపు, వీణ లతో కలిసి లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాలు పంపిణీ చేశారు.ఈ నందర్భంగా లిరాష్ట్ర మంత్రి మాట్లాడుతూలి ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనతో పాటు 10 వేల మంది ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ సెట్స్), అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, విదేశీ భాషల శిక్షణ ద్వారా ఉపాధి కల్పించినందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం దాదాపు ఇప్పటి వరకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్‌లో 1 వేయి 250 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం అందుబాటులోకి వచ్చిన అనంతరం స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని, రామకృష్ణాపూర్ ప్రాంతంలో కొత్త బొగ్గు గనిని ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని, అటవీ అనుమతులు వచ్చిన వెంటనే తదుపరి పనులు ప్రారంభిస్తామని, గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులకు 70 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు చేపట్టాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చెన్నూర్ లో ఈ నెల 24, 25 తేదీలలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందులో సుమారు 20 మంది వైద్యులు సేవలందించనున్నారని, కోటపల్లి, వేమనపల్లి మండలాల ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జైపూర్ మండలం పురోగతి బాగుందని, ఇప్పటికే ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులు పొందాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన నూతన చేయూత పింఛన్లను జైపూర్ మండలంలోని 509 మంది, భీమారం మండలంలోని 231 మంది అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 11 గంటలకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అందని వారు తమ సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు సమర్పించి రసీదు పొందాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని, సాధ్యం కాని అంశాలకు గల కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో మల్టీ మార్కెట్

సెంటర్‌కు కసరత్తు...

ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఐటీడీఏ పీఓ మంద మకరందు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: పట్టణంలో మల్టీ మార్కెట్ సెంటర్ ఏర్పాటుకు అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మల్టీ మార్కెట్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు సంబంధిత శాఖల అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల అనుకూలత, రవాణా సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్ వసతి తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన స్థల విస్తీర్ణం, ఇతర సాంకేతిక అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సర్వే నివేదికలు, సాంకేతిక అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశించారు.మల్టీ మార్కెట్ సెంటర్ అందుబాటులోకి వస్తే స్థానిక వ్యాపారులు, రైతులు, గ్రామీణ ప్రాంతాల ఉత్పత్తిదారులకు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని పీఓ పేర్కొన్నారు. తద్వారా స్థానికంగా వాణిజ్య కార్యకలాపాలు అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టి, మార్కెట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఈఈటీడబ్ల్యూ తనాజీ, ఏపీఓ (పీవీటీజీ) ఆత్రం భాస్కర్, తహసీల్దార్ రియాజ్ అలీ తదితర అధికారులు పాల్గొన్నారు.



నేరాల కట్టడికి నిరంతర నిఘా

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

ఎస్పీ నితికా పంత్,

కాగజ్‌నగర్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ...



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: పట్టణంలో నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ నితికా పంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి, కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.పట్టణంలో గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, మట్కా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా నిరంతర నిఘా కొనసాగించాలన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించడంతోపాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నేరస్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, వారికి సత్వర న్యాయం అందించేలా పనిచేయాలన్నారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.నేరస్తుల పట్ల కఠినంగా, బాధితుల పట్ల సౌమ్యంగా వ్యవహరించాలని, ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, మెరుగైన పోలీస్ సేవలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు.



మారుతున్న కాలానికి

అనుగుణంగా సాగు పద్ధతులు

ఆధునిక విధానాలను అందిపుచ్చుకుంటేనే అధిక దిగుబడులు ....ఏఈఓ సౌజన్య



జననినాదం,సిరికొండ17: మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకుంటూ ఆధునిక వ్యవసాయ విధానాలను అందిపుచ్చుకోవాలని సిరికొండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సౌజన్య అన్నారు. సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో రైతు మానే శేషారావు పొలంలో రాశి 929 రకం పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా వ్యవసాయంలో వస్తున్న నూతన సాంకేతికతను రైతులు వినియోగించుకోవాలన్నారు. కాపాస్ క్రాంతి మిషన్ కింద అందించిన విత్తనాలను సాగు చేయాలని సూచించారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తూ, విత్తనాలు విత్తే సమయంలో వ్యవసాయ శాఖ నూచించిన దూరాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. సరైన పంట యాజమాన్య పద్ధతులు అవలంబిస్తూ ఆధునిక సాగు విధానాలను అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో రాశి సీడ్స్ క్రాప్ మేనేజర్ ప్రమోద్ కుమార్, స్థానిక సర్పంచ్ ప్రవీణ్, రాశి సిబ్బంది నవీన్ చారి, రైతులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల పరిరక్షణకు 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవంబర్ 28న ఆసిఫాబాద్‌లో ఆదివాసీల భారీ ఊరేగింపు, బహిరంగ సభ



జనినినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం ఆహ్వాన సంఘం నాయకులు పిలుపునిచ్చారు.సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవ లక్ష్మి, మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబూరావు, మాజీ శాసన సభ్యులు ఆత్రం సక్కు చేతుల మీదుగా గోడ ప్రతుల ఆవిష్కరణ జరిగింది.ఆదివాసీల భూమి, పోడు భూముల హక్కులు, అటవీ హక్కుల పరిరక్షణ, ఆదివాసీల ఆత్మగౌరవం, ఆదివాసుల సంస్కృతి పరిరక్షణ, రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న భూమి సమస్యలు, నిరుద్యోగం, విద్య, వైద్యం, ఉపాధి, గిరిజన ప్రాంతాల అభివృద్ధి తదితర సమస్యలపై మహాసభల్లో చర్చించనున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, అటవీ హక్కుల చట్టాలు, గ్రామ సభల విస్తరణ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని మహాసభల ద్వారా డిమాండ్ చేయనున్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవన విధానం, సహజ వనరులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.నవంబర్ 27న సాంస్కృతిక కార్యక్రమాలతో మహాసభలు ప్రారంభమై, నవంబర్ 28న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ఆదివాసీ ఊరేగింపు, భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోరేంగ మాల శ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, ప్రజాస్వామ్య యువజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడిసెల కార్తీక్, నరేష్, గుంవంతరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా
నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయం ... ఎమ్మెల్యే అనిల్ జాదవ్



జనినినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి నవంబరు 17: ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పూర్తి పారదర్శకతతో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బోథ్ నియోజకవర్గంలోని సిరికొండ మండల కేంద్రంలో మంగళవారం రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించి, అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో జిల్లావ్యాప్తంగా సుమారు 14,500 కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నామని, ఒక్క సిరికొండ మండలంలోనే 4,500 పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. మారుమూల ప్రాంతాలు, పీవీటీజీ గ్రామాల్లోని దివ్యాంగులకు ప్రత్యేక రిమ్స్ వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో పాటు పింఛన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు నవంబర్ 19 నుంచి నాలుగు వారాలపాటు విడతలవారీగా గ్రామాల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డు ఆధారంగా కుటుంబ యజమాని వివరాలు, నామినీ వివరాలను నమోదు చేసి, దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నిరుపేద ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలను అర్హులకు దశలవారీగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, డీఆర్డీఏ అధికారి రవీందర్ రాథోడ్, తహసీల్దార్ అరవింద్, ఎంపీడీవో సంతోష్, స్థానిక సర్పంచ్ దత్తు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశల సహనానికి పరీక్ష పెట్టొద్దు..!

ఇచ్చిన హామీ మేరకు రూ.18 వేల వేతనం చెల్లించాలి
డిసెంబరు 15 నుంచి నిరవధిక సమ్మెకు జేఏసీ పిలుపు



జనినినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: ఆశా కార్యకర్తల సహనాన్ని ప్రభుత్వం పరీక్షించవద్దని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్, అధ్యక్షుడు టి.దివాకర్ డిమాండ్ చేశారు. జేఏసీ (ఏఐటీయూసీ– సిఐటియు – బి ఆర్ టి యు) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు ఆశా కార్యకర్తలు నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంరక్షణతో పాటు టీకాల కార్యక్రమాలు, ఆరోగ్య సర్వేల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఇన్ని బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి నెలకు కేవలం రూ.9,900 చెల్లించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఆశా కార్యకర్తలకు రూ.18 వేల స్థిర వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా దాన్ని అమలు చేయకపోవడం విచారకరమన్నారు. పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఫైలు ప్రక్రియలో ఉందని చెప్పడం తప్ప ఆచరణలో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన ఆశాల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేయడం తగదన్నారు.

డిసెంబరు 15 నుంచి పోరుబాట...

ఆశా కార్యకర్తలకు రూ.18 వేల స్థిర వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.50 లక్షల బీమా, మరణ ఖర్చులకు రూ.50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ సమయంలో రూ.5 లక్షలు, నగం పెన్షన్ ఇవ్వాలని, వారానికి ఒకరోజు సెలవు, 20 రోజుల సాధారణ సెలవులు, ఆరు నెలల వేతనంతో కూడిన వైద్య, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం అర్హతలున్న ఆశాలకు పదోన్నతులు కల్పించాలని, రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.30 వేలు, రెండు డీఏలు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. డిసెంబరు 15లోగా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆశా కార్యకర్తల సహనానికి పరీక్ష పెట్టకుండా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

పారిశుధ్య మెరుగుదలకు సైడ్‌డ్రైన్ నిర్మాణం

సర్పంచ్ పేందోర్ మాధవ్‌రావు
ఎంపీ నిధులతో సైడ్‌డ్రైన్ నిర్మాణానికి భూమిపూజ



జనినినాదం,సిర్పూర్(యు), నవంబరు 17: గ్రామంలో పారిశుధ్య మెరుగుదలకు సైడ్‌డ్రైన్ నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ పేందోర్ మాధవ్‌రావు అన్నారు. బాబ్జిపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని బాబ్జిపేట్‌లో ఎంపీ నిధులతో చేపట్టనున్న సైడ్‌డ్రైన్ నిర్మాణ పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. బీజేపీ అధ్యక్షుడు మాణిక్‌రావు, ఉపసర్పంచ్ సోయం రాజు, గ్రామ పెద్దలతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డ్రైన్ నిర్మాణంతో వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి చేరకుండా అడ్డుకోవచ్చని, గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన ఎంపీకి గ్రామస్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు

సమాజ సమస్యలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల సేవలు అభినందనీయం
డీపీఆర్ఓ సంపత్ కుమార్



జనినినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 17: సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ పాత్రికేయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి వై. సంపత్ కుమార్ అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పాత్రికేయ వృత్తిలో నిబద్ధతతో పనిచేస్తూ రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందుకున్న మీర్జా సలీం బేగ్, హాఫిజ్ మహమ్మద్ సాజిద్ ఖాన్‌లను మంగళవారం శాలువాలతో సత్కరించి అభినందించారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీయూడబ్ల్యూజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన పదో వార్షిక సర్వసభ్య సమావేశం, అవార్డుల ప్రదానోత్సవంలో వీరికి పురస్కారాలు అందజేశారు. జర్నలిజం రంగంలో వారు అందిస్తున్న సేవలకు ఈ అవార్డులు గుర్తింపుగా నిలుస్తాయని సంపత్ కుమార్ అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో నిజాయతీ, నిష్పక్షపాత వైఖరితో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. మీర్జా సలీం బేగ్ దినపత్రిక మున్సిఫ్ ఆసిఫాబాద్ ప్రతినిధిగా, టీయూడబ్ల్యూజేయూ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. హాఫిజ్ మహమ్మద్ సాజిద్ ఖాన్ దినపత్రిక ఆదాబ్ తెలంగాణ, టీ టీవీ న్యూస్ జిల్లా ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మునావరుద్దీన్, ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ మునావర్ ఖాన్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ ఫయాజుద్దీన్, సభ్యుడు మోయిన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి


ఆర్థిక భద్రత కల్పించాలని ఉపాధ్యాయుల వినతి



జనినినాదం,జైనూర్, సిర్పూర్(యు), నవంబరు 17: ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని జైనూర్ మండల ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ విధానంతో ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా లేకుండా పోతుందని, పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు ఓపీఎస్ అమలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జాధవ్ మధుకర్, సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జాదవ్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు చవాన్ గోపాల్, కోరేంగా వామన్, చవాన్ దేవు, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ రవీందర్, ఆడే సుజాత, బానోత్ కైలాష్, గందం సత్యనారాయణ, రాంజీ, ఇశ్రు, రాథోడ్ మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ టవర్స్" కు విశేష స్పందన

అర్హత కలిగిన వారు డిసెంబర్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి
కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 17 : నిజామాబాద్ నగరంలోని నాగారం ప్రాంతం ఆర్‌జీకే కాలనీలో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్ లో ఫ్లాట్ల కేటాయింపు కోసం ప్రభుత్వం చేపట్టిన దరఖాస్తుల స్వీకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో నివసిస్తున్న అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో సొంత ఇంటిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ నగరంలోని ఆర్‌జీకే కాలనీలో 480 ఫ్లాట్ల కేటాయింపునకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 512 చదరపు అడుగులు కాగా, ఒక్కో ఫ్లాట్‌పై ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ మినహాయించి లబ్ధిదారుడి వాటాగా తాత్కాలికంగా రూ.3.50 లక్షలు నిర్ణయించబడిందని, ఫ్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు.అర్హత కలిగిన దరఖాస్తుదారులను ముందుగా ఐడీ వెరిఫికేషన్ ద్వారా గుర్తించి, అనంతరం లాటరీ విధానంలో ఫ్లాట్ల కేటాయింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ లేని వారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించని వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన నిజామాబాద్ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిసెంబర్ 5వ తేదీ లోపు మీ సేవా కేంద్రాల ద్వారా లేదా అధికారిక మీ సేవా వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

పేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా

కాంగ్రెస్ పార్టీ తిర్యాణి మండల మాజీ అధ్యక్షుడు చిత్తరి సాగర్
వైద్య ఖర్చుల కోసం శ్రీవాణికి రూ.60 వేల చెక్కు అందజేత



జనినినాదం,తిర్యాణి నవంబరు 17: అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ తిర్యాణి మండల మాజీ అధ్యక్షుడు చిత్తరి సాగర్ అన్నారు. మంగళవారం తిర్యాణికి చెందిన దురిశెట్టి శ్రీవాణికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల సర్పంచ్ మడావి రాజేష్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మంజూరు చేసిన నిధులు తమకు అందేలా సహకరించిన ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, ఇతర కాంగ్రెస్ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పున్నం హరీష్‌కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తుంరం గోపాల్, నాయకపుగూడ సర్పంచ్ ఎదుల సుమలత శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొదురుపాక పవన్, పడగల అమర్, బొక్కనపల్లి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి

నియోజకవర్గ అభివృద్ధికి 800 కోట్లతో వివిధ పనులు

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 17: చెన్నూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల బాలాజీ గార్డెన్స్‌లో కోటపల్లి, చెన్నూర్ మండలాలు, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, చెన్నూర్, కోటపల్లి మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అజ్మత్ అలీ, నాగేశ్వర రెడ్డి, చెన్నూర్ డి.టి. సనత్, అధికారులతో కలిసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టి, నేడు చెన్నూర్ అర్బన్ పరిధిలో 509 మంది, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో 257 మంది, కోటపల్లి మండల పరిధిలో 457 మంది కలిపి మొత్తం 1 వేయి 223 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరు చేసి, పేదలకు పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కోటపల్లి మండలంలో పలువురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టలేని పరిస్థితి ఉందని, నిజమైన నిరుపేదలకు ఇండ్ల నిర్మాణంలో సహకారం అందించేలా అధికారులు, కాంట్రాక్టర్ల సహకారంతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గంలోని కొండ పోశమ్మ ఆలయానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు, కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఆలయ పరిసరాలలో 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు, భక్తుల కోసం మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంట చేసుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, 3, 4 నెలలలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్‌లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, సంబంధిత పనులు త్వరలో వేగవంతం కానున్నాయని తెలిపారు. కొండపోశమ్మ ఆలయం, శివాలయం, జైపూర్ క్రాకడైల్ పార్క్ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ చెన్నూర్ ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ.70 కోట్లు మంజూరయ్యాయని, హామ్ రోడ్లకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.83 కోట్లు, రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ.63 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. చెన్నూర్ పట్టణంలో అమృత్ పథకం క్రింద ఇంటింటికీ త్రాగునీటి సరఫరా పనులకు 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లిలో 40 కోట్ల రూపాయలు, మందమర్రిలో 30 కోట్ల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జోడువాగు రహదారి అభివృద్ధికి 100 కోట్ల రూపాయలతో కొత్త రహదారి మంజూరైందని, టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో ప్రమాదాలకు కారణమవుతున్న రహదారిపై మరమ్మతుల కోసం 2 కోట్ల రూపాయలు కేటాయించి పనులు చేపట్టామని తెలిపారు. చెన్నూర్ వట్టణంలో రహదారి విస్తరణకు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించి స్థలాలు వదులుకోవడం అభినందనీయమని, వారి సహకారంతో చేపట్టిన రోడ్డు పనులను 2 నెలలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోటపల్లి నుంచి చెన్నూర్, మంచిర్యాల వైపు వెళ్లే ప్రజలకు సౌకర్యంగా 1.60 కోట్ల రూపాయలతో రహదారి పనులు పూర్తి చేశామని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గతంలో కాకా వెంకటస్వామి, జి.వినోద్ కుమార్ ల కృషితో 850 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటైందని, ప్రస్తుతం అదనంగా 1 వేయి 250 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయని, వచ్చే ఏడాదిలో పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ పరిధిలో కొత్త బొగ్గు గనిని మంజూరు చేయించామని, అటవీ అనుమతులు పూర్తయిన అనంతరం 6 నెలలలో గని ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని, తద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేయించామని, అవసరమైన అదనపు ఒక ఎకరం స్థలాన్ని కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయలతో, ఇంటర్మీడియట్ కళాశాలలో 1.40 కోట్ల రూపాయలతో మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ 3 బదిలీలలో పని చేస్తుందని, గతంలో డయాలసిస్ కోసం మంచిర్యాలకు వెళ్లవలసి వచ్చేదని, ప్రస్తుతం స్థానికంగానే సేవలు అందుతున్నాయని తెలిపారు. కొత్త ఆసుపత్రిలో కార్డియాలజీ యూనిట్, అత్యవసర వైద్య విభాగం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, 100 పడకల ఆసుపత్రిలో 20 మంది వైద్యులతో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సోమన్‌పల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, క్రీడలు, ఇతర సదుపాయాలతో సమీకృత పాఠశాలను నిర్మిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం కోసం వచ్చే వారంలో చెన్నూరులో ఆర్ టి సి బస్ డిపో ఏర్పాటు చేయడం జరుగుతుంది, డిపో ద్వారా సుమారు 68 బస్సులు అందుబాటులోకి వస్తాయని, మారుమూల గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కాళేశ్వరం, దుగ్నేపల్లి, కర్రగుట్టపల్లి తదితర ప్రాంతాలకు ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 800 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒక్కో గ్రామానికి 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల రూపాయల వరకు పనులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే 2 సంవత్సరాలలో ప్రతి గ్రామానికి అదనంగా 20 లక్షల నుంచి 25 లక్షల రూపాయల వరకు అభివృద్ధి పనులు మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు అల్పాహార పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. త్వరలో ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా చేపట్టనున్నారని తెలిపారు.. జిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా చేయూత పింఛన్ల దరఖాస్తులు పునఃపరిశీలనకు వెళ్లాయని, ఆస్తులు, భూములు, విద్యుత్ వినియోగం తదితర వివరాలపై సందేహాలు ఉన్నవారిని క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదరం ధ్రువపత్రాల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగుల కోసం నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న అర్హులకు నిబంధనల ప్రకారం పింఛన్ అందుతుందని తెలిపారు. ఎవరైనా అర్హులు శిబిరాలకు హాజరుకాకపోయినా, ధ్రువపత్రాల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన స్లాబ్ ఏరియా, ఇతర మార్గదర్శకాలను లబ్ధిదారులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సెప్టెంబర్ 30 వరకు స్లాబ్ ఏరియా విషయంలో ఉన్న కొన్ని ఉల్లంఘనలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, తదువరి నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని జియో ట్యాగింగ్, ఫొటోల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, ఉపగ్రహ చిత్రాల ఆధారంగా నిర్మాణ స్థితిని పరిశీలించే విధానం అమలులో ఉందని వివరించారు. ప్రభుత్వ నిధులు నిజమైన అర్హులకు చేరాలనే ఉద్దేశంతో పారదర్శకంగా పర్యవేక్షణ జరుగుతుందని, లబ్ధిదారులు అధికారుల సూచనలను పాటించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చేరికలు పెరిగాయని, మందమర్రి, భీమారం, జైపూర్, చెన్నూర్ మండలాలలో గణనీయమైన పురోగతి నమోదైందని తెలిపారు. విద్యార్థులకు సరిపడా గదులు, పడకలు, పరుపులు, ప్రత్యేక భోజనశాలలు ఏర్పాటు చేస్తున్నామని, మెరుగైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కోటపల్లి మండలంలో వసతి సదుపాయాల మెరుగుదలకు 70 లక్షల రూపాయలు మంజూరు కాపాడి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో పాత భవనాలలో కొనసాగుతున్న ఎస్.సి. వసతి గృహాలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని, జైపూర్ మండలంలో సుమారు 2 కోట్ల రూపాయలతో నూతన ఎస్.సి. వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కోటపల్లి మండలంలో సుమారు 80 లక్షల రూపాయలతో 6 గదులతో కూడిన నూతన వసతి గృహ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మందమర్రిలోని వసతి గృహాన్ని సింగరేణి సంస్థ సహకారంతో మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

అనంతరం 78 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

చెన్నూర్ పట్టణంలో 3 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లివెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్నిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర మంత్రిలి మాట్లాడుతూ సుమారు 3.30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ వసతి గృహంలో 120 మంది విద్యార్థినులకు వసతి కల్పించేలా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బి.సి.ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు పట్టణాలు, గ్రామాలలో సి.సి. రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, వర్షాకాలంలో మురుగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ బి.సి., ఎస్.సి., ఎస్.టి. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించాలని, మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య, మెరుగైన వసతి అందించేందుకు డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్ నిధులను వినియోగిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించి, మంచి ఉద్యోగ అవకాశాలు పొందేలా ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి 50 లక్షల రూపాయలు, మున్నూరు కాపు సంఘానికి 2 విడతలలో 30 లక్షల రూపాయలు, 20 లక్షల రూపాయలు, పద్మశాలి సంఘానికి 15 లక్షల రూపాయలు, విశ్వబ్రాహ్మణ సంఘానికి 30 లక్షల రూపాయలు, గౌడ సంఘానికి 30 లక్షల రూపాయలు, మైనారిటీలకు 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, యాదవ సంఘ భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా జైపూర్ మండలంలో సుమారు 1.90 కోట్ల రూపాయలతో నూతన ఎస్.సి. వసతి గృహం, కోటపల్లిలో శిథిలావస్థకు చేరిన ఎస్.సి. వసతి గృహం స్థానంలో సుమారు 85 నుండి రూ.90 లక్షల రూపాయల వ్యయంతో కొత్త భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, పాత గదుల మరమ్మతులు, భోజనశాల, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం 1 కోటి రూపాయలకు పైగా ఖర్చు చేయడం జరిగిందని, భీమారం ఆశ్రమ పాఠశాలలో భోజనశాల మరమ్మతులు, నీటి నిల్వ సమస్య పరిష్కారానికి డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన భోజనం, వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని తెలిపారు. కోటపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 40 లక్షల రూపాయలతో పనులు చేపట్టామని, అదనంగా మరో 60 లక్షల రూపాయలు వెచ్చించి మిగిలిన సదుపాయాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలు, పాఠశాలలలో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వ భవనాలలోకి మార్చేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల నమోదు శాతం గణనీయంగా పెరిగిందని, మందమర్రి, భీమారం, జైపూర్ మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరుగుదల నమోదైందని, విద్యారంగంలో జిల్లాకు వచ్చిన ప్రశంసలు, అవార్డు ఇందుకు నిదర్శనమని తెలిపారు. 10వ తరగతి పరీక్షలలో ప్రస్తుతం 98 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని, 100 శాతానికి చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయులు, మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తున్నాయని, మంచిర్యాల జిల్లాను విద్యారంగంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల అందజేత.

జమ్మికుంట,నవంబర్ 17: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్లకు సంబంధించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు 583, జమ్మికుంట మండల పరిషత్ పరిధిలోని 20 గ్రామాలకు కలిపి మొత్తం 553 నూతన పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం జమ్మికుంటలోని ఎంపీఆర్ గార్డెన్ లో నిర్వహించిన చేయూత నూతన పెన్షన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, ముఖ్య అతిథిగా హుజూరాబాద్ ఆర్డీవో జల కుమారి నాయక్ వాడి, హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్, సభాధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఒక్కొక్క వార్డు నుంచి ఒక లబ్ధిదారుని చొప్పున మొత్తం 30 మందికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఆర్డీవో జల కుమారి నాయక్ వాడి, మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి, చేతుల మీదుగా మంజూరు ఉత్తర్వులు అందజేశారు.అదేవిధంగా జమ్మికుంట మండల పరిషత్ పరిధిలోని 20 గ్రామాలకు ఒక్కొక్క గ్రామం నుంచి ఒక లబ్ధిదారుని చొప్పున 20 మందికి సంబంధిత గ్రామ సర్పంచులు, ఎంపీడీవో ఆర్. పద్మావతి , ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఆర్డీవో జల కుమారి నాయక్ వాడి, చేతుల మీదుగా



మంజూరు ఉత్తర్వులు అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన జమ్మికుంట మండలంలోని 20 గ్రామాల పెన్షన్ లబ్ధిదారులకు, మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల లబ్ధిదారులకు ఎంపీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అవసరమైన ఏర్పాట్లను ఎంపీడీవో ఆర్. పద్మావతి , మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి, సమన్వయంతో చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోమాతను పూజించే భూమి పావనం

గోపాష్టమి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



ఇందూరు 17: సనాతన ధర్మంలో గోమాతను, స్త్రీని పూజించే భూమి పావనమవుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. గోశాల కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని గోపాల్ బాగ్ లో గోపాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం వస్తుందన్నారు. ఇందూరు గోశాలకు దక్షిణ భారతదేశంలోనే పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ఈ గోశాలకు సుమారు వందేళ్ల చరిత్ర ఉందన్నారు. భవిష్యత్తులో గోశాలకు ఎటువంటి అవసరం ఉన్నా..తాను ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోశాల కమిటీ అధ్యక్షులు పవన్ కేడియా, ట్రస్ట్ అధ్యక్షులు కైలాష్ గోయెంకా, కార్యదర్శులు మాస్టర్ శంకర్, కమల్ ఇనాని, కోశాధికారి ధన్పాల్ శ్రీనివాస్, సీనియర్ ట్రస్ట్ మెంబర్ ప్రదీప్ జై భీమానీ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్త, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజు, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి ధన్ పాల్ దత్తు బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293. **Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197